తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 22 సంచిక : 324 | గురువారం అక్టోబర్ 31 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

## కెన్యాలో ప్రిపరేషన్ వర్క్‌లో రాజమౌళి

8 లో..

ఇదండీ..కబురు..





## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

### డీఏ పెంపు ఉత్తర్వులు జారీ

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 30

దీపావళి పండుగ సందర్భంగా ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 3.64 శాతం డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. డీఏ పెంపు 2022 జులై ఒకటో తేదీ నుంచి వర్తిస్తుందని తెలిపింది. నవంబరు జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై ఒకటి నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నారు.2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేపడతారు. విశ్రాంత ఉద్యోగులకు డీఏ బకాయిలు 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

## భారాస నేతలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు: మంత్రి కోమటిరెడ్డి 02

## కేంద్ర ప్రభుత్వం నిధులు ఎక్కడికి పోతున్నాయి -ఎంపీ రఘునందన్‌రావు



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 30

గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు.



# తెలంగాణ నుంచే మోడీపై యుద్ధం

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 30

కులగణనను నవంబర్ 31లోగా పూర్తి చేసి దేశానికి రోల్ మోడల్ గా నిలుద్దామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన పూర్తి చేసి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసేందుకు మోదీపై తెలంగాణ నుంచే యుద్ధం ప్రకటిద్దామని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందని సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. తుక్కుగూడ సభలో ఏఐసీసీ అగ్రనేత సోనియా కూడా హామీ ఇచ్చారని చెప్పారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే హరిహరాదులు అడ్డొచ్చినా చేసి తీరుతుందని చెప్పారు. రాహుల్ మాటను నిలబెట్టడం ప్రతి కాంగ్రెస్ నాయకుడి కర్తవ్యమని చెప్పారు.

### కాంగ్రెస్ తోనే రేవంత్ కు గుర్తింపు

కాంగ్రెస్ పార్టీ లేకుంటే రేవంత్ రెడ్డికి గుర్తింపులేదని, పార్టీతోనే గుర్తింపు, పదవి వచ్చాయని సీఎం అన్నారు. కార్యకర్తలు, నేతలంతా కష్టపడితేనే తనకు ఈ బాధ్యత వచ్చిందని చెప్పారు. పార్టీ జెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధానాన్నే అమలు చేశామని వివరించారు. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది అబ్జర్వర్స్ ను నియమించాలని పీసీసీకి సూచించారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదని, ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిదని సీఎం అన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని చెప్పారు.

### పార్టీకి నష్టం చేకూర్చే వారిని సహించం

కాంగ్రెస్ నాయకులు ఎవరైనా పార్టీకి నష్టం చేకూర్చేలా ఇష్టానుసారం మాట్లాడితే సహించబోమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాను చట్టాన్ని అమలు చేస్తానని, వ్యక్తిగత ఎజెండాతో పనిచేయనని చెప్పారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని అన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 10 నెలల్లో యాభై వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం గుర్తు చేశారు. అగ్రవర్ణాల కోసమే గ్రూప్-1 నిర్వహిస్తున్నారని కొందరు ప్రచారం చేశారని, సెలక్ట్ అయిన 31,383 మందిలో అగ్రవర్ణాలు 10%లోపేనని అన్నారు. 57.11% బీసీలు,15.38% ఎస్సీలు, 8.87% ఎస్టీలు, 8.84% ఈడబ్ల్యూఎస్ కోటాలో సెలక్ట్ అయ్యారని చెప్పారు. స్పోర్ట్స్ కోటాలో 20 మంది సెలక్ట్ అయ్యారని వివరించారు.



## జన్వాడ ఫామ్ హౌస్ కేసు.. విచారణకు హాజరైన రాజ్ పాకాల

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 30 జన్వాడ ఫామ్‌హౌస్ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మోకిల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. న్యాయవాదితో పాటు ఆయన విచారణకు వచ్చారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. ఇటీవల రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని అందులో పేర్కొన్నారు.జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఇటీవల సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. ఇక్కడి రిజర్వ్ కాలనీలో ఉన్న రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి పార్టీ నిర్వహించారు. భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 21 మంది పురుషులు, 14 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నారు. 35 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. రాజ్ పాకాల స్నేహితుడు విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగానే రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు.

## పాదయాత్రకు సిద్ధం.. రేవంత్‌రెడ్డి సెక్యూరిటీ లేకుండా

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 30

మూసీ సుందరీకరణకు తాము అనుకూలమేనని.. అయితే సుందరీకరణ పేరిట స్థిరాస్తి వ్యాపారానికి వ్యతిరేకమని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మూసీ పేరిట కమీషన్లు, పేదల ఇళ్లను కూల్చడం వంటి వాటిని వ్యతిరేకిస్తున్నామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీ రాజమౌళి సినిమాను తలపిస్తోందంటూ ఎద్దేవా చేశారు.



02

## వైద్యారోగ్యశాఖ కీలక నిర్ణయం..

### తెలంగాణలో మయోనైజ్‌పై నిషేధం



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 30

తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆహార ప్రియులు ఎంతో ఇష్టంగా తినే మయోనైజ్‌పై నిషేధం విధించాలని నిర్ణయించింది. ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో సమీక్ష అనంతరం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. రాష్ట్రంలో హోటళ్లు, ఫుడ్‌స్టాళ్లలో తరచూ తనిఖీలు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. రాష్ట్రంలో కొత్తగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కల్తీ ఆహారం తీసుకొని పలువురు తీవ్ర అనారోగ్యం పాలవుతోన్న ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

02

## పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

- కేంద్రం నిధులు ఇచ్చినా దారి మళ్లించిన రేవంత్
- రు.1200కోట్లు విడుదల చేస్తే..కేవలం 200 కోట్లు ఖర్చు
- సర్కార్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి రఘునందన్ రావు

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 30

గ్రామాల అభివృద్ధిని కాంక్షించి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించడం సరికాదన్నారు.పల్లె ప్రగతి నిధులు విడుదల చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో పంచాయతీ సెక్రటరీలు కూడా సొంత డబ్బుతో పనులు చేయించారన్నారు.రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా గ్రామాలు బాగుండాలని కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని రఘునందన్ రావు అన్నారు.



తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# సైబర్ సవాలు



అమృతంతో పాటు హాలాహలం పుట్టిందట. సౌకర్యాలెన్నో తెచ్చిన డిజిటల్ సాంకేతికత విసురు తున్న తాజా సవాళ్ళను చూస్తే అదే గుర్తొస్తుంది. రెచ్చిపోతున్న సైబర్ మోసగాళ్ళు, పెచ్చుమీరు తున్న డిజిటల్ స్కామ్‌ల సంఖ్యే అందుకు తార్కాణం. 'డిజిటల్ అరెస్ట్ మోసాల' బారినపడి ఓ రిటైర్డ్ ప్రొఫెసర్ రూ. 75 లక్షలు, ఓ పారిశ్రామికవేత్త రూ. 7 కోట్లు నష్టపోయిన కథనాలు అమాయ కుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. చదువు లేని సామాన్యుల దగ్గర నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్న వైనం అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.కొత్త సాంకేతికత వచ్చినప్పుడల్లా కొత్త రకం మోసాలూ అంతే వేగంగా ప్రభవించడం ఆది నుంచీ ఉంది. అయితే, అడ్డుకట్ట వేసినప్పుడల్లా మోస గాళ్ళు సైతం తెలివి మీరి కొత్త రీతుల్లో, మరింత సృజనాత్మకంగా మోసాలు చేయడమే పెను సవాలు. అనేక అంశాలతో ముడిపడ్డ దీన్ని గట్టిగా తిప్పికొట్టాలంటే ఏకకాలంలో అనేక స్థాయుల్లో చర్యలు చేపట్టాలి. అందుకు ప్రజా చైతన్యంతో పాటు ప్రభుత్వ క్రియాశీలత ముఖ్యం. సాక్షాత్తూ భారత ప్రధాని సైతం తన నెల వారీ 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంలో తాజాగా ఈ 'డిజిటల్ అరెస్ట్ మోసాల' గురించి ప్రస్తావించారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. బాధితులను ముందుగా ఫోన్‌లో సంప్రతించడం, మీ ఆధార్ నంబర్ – ఫోన్ నంబర్‌పై వెళుతున్న డ్రగ్స్ పార్సిల్‌ను పట్టుకున్నామనడం, ఆపై వాట్సప్, స్కైప్‌లలో వీడియో కాల్‌కు మారడం, తాము నిజమైన పోలీసులమని నమ్మించడం, నకిలీ పత్రాలు చూపి 'డిజిటల్ అరెస్ట్' చేసినట్టు బాధితులను భయపెట్టడం, ఆఖరికి వారి కష్టార్జితాన్ని కొల్లగొట్టడం 'డిజిటల్ అరెస్ట్ మోసాల' వ్యవహారశైలి. మోసగాళ్ళు తమను తాము పోలీసులుగా, సీబీఐ అధికారులుగా, మాదకద్రవ్యాల నిరోధక శాఖకు చెందినవారిగా, రిజర్వ్ బ్యాంక్ అధికారులుగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులుగా, చివరకు జడ్జీలమని కూడా చెప్పుకుంటూ... అమాయకులపై మానసికంగా ఒత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేసి ఆఖరికి వారి నుంచి లక్షల రూపాయల కష్టార్జితాన్ని అప్పనంగా కొట్టేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ స్కామ్, ట్రేడింగ్ స్కామ్, పెట్టుబడుల స్కామ్, డేటింగ్ యాప్‌ల స్కామ్... ఇలా రకరకాల మార్గాల్లో సైబర్ ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఏటేటా ఈ మోసాలు పెరుగు తున్నాయి. ఒక్క ఈ ఏడాదే కొన్ని వేల డిజిటల్ అరెస్ట్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. రోజూ లెక్కకు మిక్కిలిగా నమోదవుతున్న ఈ సైబర్ నేరాల గణాంకాలు చూస్తే కళ్ళు తిరుగుతాయి. 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు వస్తే, 2022లో 9.66 లక్షలు, గత ఏడాది 15.56 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇక, ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లోనే ఏకంగా 7.4 లక్షల ఫిర్యాదులు అందా యని నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సీఆర్పీ) కథనం.ఆర్థిక నష్టానికొస్తే జనవరి %–% ఏప్రిల్ మధ్య డిజిటల్ మోసాల వల్ల భారతీయులు రూ. 120 కోట్ల పైగా పోగొట్టుకున్నారు. అలాగే, ట్రేడింగ్ స్కామ్‌లలో రూ. 1420.48 కోట్లు, పెట్టుబడుల స్కామ్‌లలో రూ. 222.58 కోట్లు, డేటింగ్ స్కామ్‌లలో రూ. 13.23 కోట్లు నష్టపోవడం గమనార్హం. చిత్రమేమిటంటే, ఈ డిజిటల్ మోసాల్లో దాదాపు సగం కేసుల్లో మోసగాళ్ళు మయన్మార్, లావోస్, కాంబోడియాల నుంచి కథ నడిపినవారే!గమనిస్తే, గత పదేళ్ళలో భారతీయ మధ్యతరగతి వర్గం వార్షికాదాయం లక్షన్నర–5 లక్షల స్థాయి నుంచి రూ. 2.5 - 10 లక్షల స్థాయికి మారిందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నివేదిక. సహజంగానే ఆర్థిక స్థాయితో పాటు మధ్యతరగతి అవసరాలు, ఆకాంక్షలూ పెరిగాయి. కాలంతో పాటు జీవితంలోకి చొచ్చుకువచ్చిన డిజిటల్ సాంకేతికతను అందరితో పాటు అందుకోవాల్సిన పరిస్థితి. డిజిటల్ అక్షరాస్యత లేకపోయినా డిజిటల్ చెల్లింపు వేదికలు సహా అన్నీ అనివార్య మయ్యాయి. అయితే, సౌకర్యంతో పాటు సవాలక్ష కొత్త సవాళ్ళనూ ఆధునిక సాంకేతికత విసిరింది. అవగాహన లేమితో సామాన్యుల మొదలు సంపన్నుల దాకా ప్రతి ఒక్కరూ మోసపోతున్న ఘటనలు ఇటీవల పెరిగిపోతున్నది అందుకే. జీవితమంతా కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ము ఇలా మోసాల పాలవుతుండడంతో మధ్యతరగతి సహా అందరిలోనూ ఇప్పుడు భయాందోళనలు హెచ్చాయి. దీన్ని ఎంత సత్వరంగా, సమర్థంగా పరిష్కరిస్తామన్నది కీలకం. ప్రధాని చెప్పినట్టు 'డిజిటల్‌గా అరెస్ట్' చేయడమనేదే మన చట్టంలో లేదు. అసలు ఏ దర్యాప్తు సంస్థా విచారణకు ఫోన్ కాల్, వీడియో కాల్ ద్వారా సంప్రతించదు. కానీ, అలా అబద్ధపు అరెస్ట్‌తో భయపెట్టి డబ్బు గుంజడం మోసగాళ్ళ పని. అది జనం మనసుల్లో నాటుకొనేలా చేయాలి. డిజిటల్ నిరక్షరాస్యతను పోగొట్టి, సాంకేతికతపై భయాలను తొలగించాలి. సరిగ్గా వాడితే సాంకేతికతలో ఉన్న లాభాలెన్నో గ్రహించేలా చూడాలి. క్షణకాలం సావధానంగా ఆలోచించి, అప్రమత్తమైతే మోస పోమని గుర్తించేలా చేయాలి. ఒకవేళ మోసపోతే, ఎక్కడ, ఎలా తక్షణమే ఫిర్యాదు చేసి, సాంత్వన పొందాలన్నది విస్తృత ప్రచారం చేయాలి. మోసాలను అరికట్టి, అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలను చేపట్టాలి. మన సైబర్ భద్రతా వ్యవస్థను ఎప్పటికప్పుడు తాజా అవస రాలకు అనుగుణంగా నవీకరించాలి. అన్ని రకాల సైబర్ నేరాలపై చర్యల్లో సమన్వయానికి కేంద్రం ఇప్పటికే ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐసీ4)ను నెలకొల్పింది. తీరా దాని పేరు మీదే అబద్ధాలు, మోసాలు జరుగుతున్నందున అప్రమత్తత పెంచాలి. అవసరంతో పని లేకుండా వ్యక్తిగత సమాచారాన్ని అన్నిచోట్లా అడగడాన్నీ, అందించాల్సి రావడాన్నీ నివారించాలి. ఎంతైనా, నిరంతర నిఘా, నిర్దిష్టమైన అవగాహన మాత్రమే సైబర్ మోసాలకు సరైన విరుగుడు.

# వైద్యారోగ్యశాఖ కీలక నిర్ణయం..

# తెలంగాణలో మయోనైజ్‌పై నిషేధం

మొదటిపేజీ తరువాయి

మయోనైజ్‌ను ఎక్కువగా.. మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండ్‌విచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకుని తింటారు. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినా హోటళ్లు తీరు మార్చుకోవట్లేదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది.

**వరుస ఘటనలు..**

బంజారాహిల్స్‌లోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్‌కాలనీలలో గత శుక్రవారం సంత జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన 'దిల్లీ హాట్ మోమోస్' దుకాణంలో విక్రయించిన మాంసాహార మోమోస్, వాటితోపాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం, ఆమె పిల్లలు రుమ్షా, రఫియా తిన్నారు. అదేరోజు రాత్రి ముగ్గురికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. పిల్లలిద్దరినీ ఆసుపత్రిలో చేర్చగా తల్లి ఇంట్లోనే ఉంది. ఆదివారం రేష్మబేగం (31) పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలిస్తుండగా మధ్యలోనే మరణించింది.

అల్వాల్‌లోని గ్రిల్ హౌజ్ హోటల్‌లో నాసిరకం మయోనైజ్‌ను తిన్న కొందరు యువకులు ఇటీవల ఆసుపత్రిపాలయ్యారు. వారం కిందట ఐదుగురు వాంతులు, విరేచనాలతో స్థానిక ఆసుపత్రిలో చేరడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది జనవరి 10న కూడా ఇలాంటి ఘటనే జరిగింది. అదే హోటల్‌లో షవర్మ తిన్న 20 మందికిపైగా యువకులు 3, 4 రోజులయ్యాక ఆసుపత్రుల్లో చేరాల్సి వచ్చింది. కొంతమందికి రక్త పరీక్షలు చేయగా.. హానికర సాల్మనెల్లా బాక్టీరియా ఉన్నట్లు వైద్యులు తేల్చారు. ఆ హోటల్‌లోని షవర్మ బాగోలేదని బల్దియాకు ఫిర్యాదులు అందాయి.

సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌లోని ఓ హోటల్‌లో, టోలిచౌకి, చాంద్రాయణగుట్ట, కాటేదాన్, బంజారాహిల్స్‌లోని పలు హోటళ్లలోని షవర్మ, మండి బిర్యానీ, బర్గర్లపైనా బల్దియాకు వరుస ఫిర్యాదులు వచ్చాయి.. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ హోటళ్లు, పబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్లలో జరిపిన తనిఖీల్లోనూ నాసిరకం మయోనైజ్‌ను గుర్తించారు. ఉడికించని పదార్థమైనందున .. మయోనైజ్‌లో హానికర బాక్టీరియా విపరీతంగా వృద్ధి చెందుతుంది. మయోనైజ్‌ను గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, నూనె, ఉప్పుతో తయారు చేస్తారు.

# పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్రం

మొదటిపేజీ తరువాయి

ఆరునెలల క్రితం కేంద్రం 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1200 కోట్ల నిధులు విడుదల చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన రూ.1000 కోట్ల నిధులను రేవంత్‌రెడ్డి సర్కారు ఇతర కార్యకలాపాలకు దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉందన్న రఘునందన్.. పల్లె ప్రగతికి నిధులు వెచ్చించడం లేదని దుయ్యబట్టారు. పంచాయతీ కార్యదర్శులు సొంతంగా శానిటైజేషన్ కోసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో పనులు పూర్తి చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని.. కేవలం 200 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఆ బిల్లులు ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.600 కోట్లు పెండింగ్‌లో పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెకమండేషన్ మేరకు రూ.500 కోట్లు విడుదల చేసిందని.. నేషనల్ హెల్త్ మిషన్ కోసం 300 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. హెల్త్ సెంటర్ నిర్మాణం చేయాలని చెప్పిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకంతో గ్రామాలలో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసినా తెలంగాణ సర్కార్ వాటిని దారి మళ్లించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కావాలి కానీ కేంద్రం పేరు చెప్పేందుకు మనసు రాదంటూ మండిపడ్డారు. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కట్టిస్తామని చెప్పిందని.. వాటిని కట్టేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. ఆ నిధులను కూడా అర్బన్ మిషన్ కింద సేకరిస్తోందన్నారు. వాటిని ఎవరు పంచాలనేది దానిపై కొట్లాట మొదలైందన్నారు. కలెక్టర్లతో కాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగా ఆ నిధులు అందజేస్తామని చెబుతున్నారన్నారు. మునిసిపాలిటీలలో 250 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం తాగునీటి కోసం విడుదల చేసిందన్నారు. మా పైసలు తీసుకుని మా భాగస్వామ్యం లేకుండా ఇళ్లను పంచిపెడితే కచ్చితంగా అడ్డుకుంటాం. ఇందిరమ్మ కమిటీలు చెల్లుబాటు కావు. ప్రతి స్కీంకు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లు పెట్టే భావదారిద్ర్యం ఉంది. మూసీ శుద్ధి, సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు . అభివృద్ధి పేరుతో కార్పొరేట్ కంపెనీలకు పనులు అప్పజెబితే మాత్రం వ్యతిరేకిస్తాం. మూసీకి కొండ పోచమ్మ సాగర్ నుంచి నీరు తెస్తే 1500 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. మల్లన్న సాగర్ నుంచి నీరు తెస్తే 7వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పేదోళ్లు కట్టిన ఇంటి వద్ద 50 మీటర్ల దూరం అభివృద్ధి చేస్తాం అంటున్నారు. మూసీ అభివృద్ధిలో క్విడ్ ప్రోక్రో ఉన్నట్లు అనుమానం ఉంది. ప్రజలు బీఆర్ఎస్‌కు సీఆర్ఎస్ ఇచ్చారు.. వారిని ఫాం హౌస్‌లకు పరిమితం చేశారు. పేదోళ్లకు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులైనా ఇస్తుంది. కుక్కతోక పటాకులు పేలుస్తారా .. సుతీల్ బాంబు పేలుస్తారా చూడాలి. అదిపేలుస్తాం ఇది పేలుస్తాం అని బ్రేకింగ్ ప్లేట్ల కోసం మాట్లాడకుండా అవినీతిపరులను అరెస్టు చేస్తే మేం స్వాగతిస్తాం అని ఎంపీ రఘునందర్ రావు వెల్లడించారు.

# పాదయాత్రకు సిద్ధం..

## రేవంత్‌రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలి

మొదటిపేజీ తరువాయి

మూసీ బాధితులకు మల్లన్న సాగర్‌కు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు."మూసీ బాధితులకు గచ్చిబౌలి భూముల్లో ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దాం. సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా పాదయాత్రకు రావాలి. మమ్మల్ని డీల్ చేయడం కాదు.. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలి. పక్కనున్న వాళ్లే ఆయన్ను దించేయకుండా జాగ్రత్త పడాలి. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. 6 మంత్రి పదవులు నింపుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే భారాసకు 100 సీట్లు రావడం ఖాయం" అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# భారాస నేతలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు: మంత్రి కోమటిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో కులగణన ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భారాస నేతలు ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన కులాలకు చెందిన వారిపై భారాసకు ప్రేమలేదన్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీనవర్గాలకు చెందిన వ్యక్తినే కాంగ్రెస్ పార్టీ నియమించిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూ.. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించని కార్యక్రమాలనూ చేపడుతున్నామన్న విషయాన్ని ప్రతిపక్ష నేతలు గుర్తించాలని హితవు పలికారు.

# దీపావళికి మట్టి ప్రమిదలు కావాలా.. ఇక్కడికి వచ్చేయండి..!

కరీంనగర్ సమీపంలోని ఆరేపల్లి గ్రామంలో తొంభై శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం చేస్తూ జీవిస్తారు. ఇక్కడ కుమ్మరి వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారి సంఖ్య కూడ ఎక్కువగానే ఉంది. సుమారుగా ముప్పై కుటుంబాలు ఈ వృత్తినే నమ్ముకున్నారు. దీపావళి వస్తే చాలు.. ఈ గ్రామంలో ప్రమిదల తయారీలో కళాకారులు బిజిగా ఉంటారు. నెల రోజుల నుండే రోజుకు పన్నెండు గంటల పాటు శ్రమించి ప్రమిదలు తయారు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి నాణ్యమైన మట్టిని తీసుకువచ్చి రెండురోజుల పాటు నానబెట్టిన తరువాత కాస్తా బురదగా మార్చి ప్రమిదలు తయారు చేస్తున్నారు. వివిధ రకాల ప్రమిదల ఆకారాలు తీర్చిదిద్దుతున్నారు.తెలంగాణలో ఈ కులవృత్తి తగ్గతూ వస్తుంది. అరేపల్లి లోమాత్రం ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి ఈ వృత్తిని నమ్ముకొని మట్టిపాత్రలు తయారు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రమిదల తయారీలో వీరి నైపుణ్యం కనబడుతుంది. ఒక్కో కళాకారుడు ప్రతిరోజు మూడువేలకి పైగానే ప్రమిదలు తయారు చేస్తున్నారు.

# నాడు ముంపు.. నేడు పెద్ద పులులు.. మరోసారి కనుమరుగు కానున్న గ్రామం.. !

దేశంలోనీ అభయరణ్యాల్లో పులుల సంరక్షణకు అటవీ శాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. అటు పులులకు, ఇటు మనుషులకు నష్టం జరగకుండా, పులుల ఆవాస ప్రాంతాన్ని పెంచడానికి చర్యలు చేపట్టింది. అయితే పులుల సంరక్షణ పేరు చెబుతేనే ఆ గ్రామం వణికిపోతోంది. నాడు ముంపు పేరుతో.. నేడు పులుల పేరుతో మరోసారి కనుమరుగు కానున్న ఆ గ్రామం విలవిలలాడుతోంది. ఆ పులులకు ఆ గ్రామానికి ఉన్న సంబంధం ఏంటి..? తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!దేశంలో పెద్దపులుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగానే దేశంలోని పెద్దపులుల అభయరణ్యాలలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో సింహభాగం పెద్దపులులున్న అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ఇటీవల వీటి సంఖ్య మరింత పెరిగింది. పెద్దపులుల ఆవాసానికి ఎన్టీసీఏ పలు పథకాలను అమలు చేస్తోంది. దేశంలోనే అతి పెద్ద అభయరణ్యాలుగా పేరున్న నాగార్జునసాగర్, శ్రీశైలం నల్లమల అటవీ ప్రాంతంలోని కోర్ ఏరియాలో నివాసముంటున్న వారిని ఇతర గ్రామాలకు తరలించడంపై దృష్టి సారించింది.నల్లగొండ జిల్లా నేరేడుగోమ్మ మండలం అడవి లోపల ఉండే పొగిళ్ల, రేకులవలయం గ్రామాలను జాతీయ పులుల సంరక్షణ సంస్థ (ఎన్‌టీసీఏ) స్వచ్ఛంద గ్రామ తరలింపు కార్యక్రమం (వీవీఆర్‌పీ) కింద మైదాన ప్రాంతానికి తలించేందుకు కసరత్తు ప్రారంభించింది. నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో వాటి సంరక్షణతో పాటు అటవీ ప్రాంతంలో ఉన్న ప్రజలకు మెరుగైన జీవన స్థితిగతులను కల్పిం చేందుకు చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం పోగిళ్ళలో రెండు వేల జనాభా ఉండగా 500 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇక్కడి రైతులు నాగార్జునసాగర్ వెనుక జలాల నుంచి కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేసుకొని రెండు వేల ఎకరాల్లో పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇక్కడ మిర్చి, పత్తి అధికంగా సాగవుతుండటంతో పక్క గ్రామాల నుంచి కూడా కూలీలు ఇక్కడికి వచ్చి పనులు చేసుకుంటున్నారు. ఇప్పుడు గ్రామాన్ని అటవీ శాఖ అధికారులు ఖాళీ చేయమంటుండడంతో అందరి పరిస్థితీ అయోమయంగా మారిందనీ గ్రామస్తులు వాపోతున్నారు.తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఎందరో గ్రామాలు, ఇల్లు, భూములను త్యాగం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ముంపుకు గురైన సూర్యాపేట వాసులకు అప్పటి పాలకులు చందంపేట మండలం పోగిళ్లలో పునరావాసం కల్పించారు. అరకొర పునరావాసంతో 60 ఏళ్లు క్రితం చెట్లు, రాళ్లు రప్పలే ఉన్న ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకున్నారు. భూమిని బాగు చేసుకొని, వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దీంతో పోగిళ్ల గ్రామానికి ఓ రూపం వచ్చింది. నాగార్జున సాగర్ వెనుక జలాల నుంచి దాదాపు 5 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేసుకొని రెండు వేల ఎకరాల్లో మిర్చి, పత్తి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే బతుకు బండి గాడిలో పడుతున్న సమయంలో పులుల సంరక్షణ పేరుతో గ్రామాన్ని ఖాళీ చేయాలంటూ అటవీ శాఖ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. తాము ఎక్కడికీ వెళ్లేది లేదని, గ్రామాన్ని వదిలేది లేదని స్పష్టం చేస్తున్నారు.ఈ ప్రాంతం అమ్రాబాద్ పులుల అభయారణ్యం కావడంతో వాటి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వాటి బారి నుంచి గ్రామస్థులను కాపాడేందుకు..గ్రామాన్ని అభయారణ్యంలో విలీనం చేసి వారిని సేఫ్ జోన్ కు తరలించేందుకు అటవీ శాఖ అధికారులు గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. పొగిళ్ల గ్రామం పూర్తిగా అభయారణ్యంలోకి విస్తరిస్తుందని, ఈ మేరకు ఇక్కడున్న వారు అంగీకరిస్తే దేవరకొండసమీపంలోని ముదిగొండ వద్ద పునరావాసం కల్పిస్తామని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.

# పార్టీని నమ్ముకున్న నాయకులకు ప్రాధాన్యత దక్కేనా....

**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 30**
జుక్కల్ నియోజకవర్గంలో సుమారు 15 ఏళ్లుగా అధికారంలో కాంగ్రెస్ పార్టీ లేకున్నా క్షేత్రస్థాయిలో పార్టీ జెండా మోస్తూ పార్టీ కార్యక్రమాలను నడిపించడంలో పనిచేసిన వారిని స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పట్టించుకోవడంలేదని పలువురు బాహటంగానే ఆరోపిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకుల వల్ల ఎన్నో అవమానాలు చీత్కారాలు ఎదుర్కొని పార్టీ కోసం కష్టపడి గత అసెంబ్లీ ఎన్నికల్లో శాసనసభ సభ్యుడిగా తోట లక్ష్మీకాంతరావుకు నియోజకవర్గ ప్రజలు అవకాశం కల్పిస్తే, ఎమ్మెల్యే స్థానిక క్షేత్రస్థాయిలో నాయకుల గుణగణాలను, వారి రాజకీయ వృత్తాంతాన్ని పరిగణలోనికి తీసుకోకుండా కొత్తగా పార్టీలోకి చేరిన వారికి పదవులు కట్టబెట్టడంతో పలువురు అసంతృప్తికి గురవుతున్నారని ఇప్పటికైనా పార్టీ అధిష్టానం జుక్కల్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై దృష్టి సారించాలని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు ఎన్నికల సమయంలో తాను ఎన్నికల్లో ఓడిన గెలిచిన తనను నమ్ముకున్న పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తీర్మానం చేశారని, తీర్మానాన్ని నమ్మి ఆయన వెంట నడిచిన నాయకులకు న్యాయం దక్కడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత కొత్త నాయకులు కలిసేన....**

నియోజకవర్గంలో మండల గ్రామస్థాయి నాయకుల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకుల పట్ల గ్రామాలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ పార్టీలో చేర్చుకోవడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఏకచత్రాధిపత్యంగా గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవినీతిని మూట కట్టుకున్న నాయకులను కాంగ్రెస్ లో చేర్చుకోవడం వల్ల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాలలో అధికార పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొత్తగా చేరిన నాయకులకు పదవులు, అభివృద్ధి పనుల పంపిణీలో ముడుపులు తీసుకొని పదవులు కట్టబెట్టినట్లు జుక్కల్ నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు అమలయ్యేనా...**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడే పని చేసిన వారికే పదవులు దక్కుతాయని సమావేశాలలో చెప్పినప్పటికీ నియోజకవర్గాల్లో పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి కాకుండా పార్టీలో చేరిన కొత్తవారికి పదవులు కట్టబెడుతున్నారని నాయకులు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

**దిద్దుబాటు చర్యలు జరిగేనా....**

జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి అయిన లక్ష్మీకాంతరావు ఎన్నికల ప్రచారాన్ని అప్పటి బిఆర్ఎస్ నాయకులు అడ్డగిస్తే స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థికి అడ్డుపడితే, ప్రచారాన్ని అడ్డుకున్న వారిని పార్టీలో చేర్చుకోవడం పట్ల తీవ్ర వ్యతిరేకత మొదలైంది. నియోజకవర్గం చెందిన నాయకులు కార్యకర్తలు పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లనునట్లు విశ్వసనీయ సమాచారం కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ అగ్ర నాయకులు, ఎమ్మెల్యే దృష్టి సారించి తమ నిర్ణయాల వల్ల జరిగిన పరిణామాలపై దిద్దుబాటు చర్యలను చేపట్టి పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుదలను అడ్డుకున్న బిఆర్ఎస్ పార్టీ సంబరాలు



**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 30 :**
తెలంగాణ రాష్ట్ర ప్రజలపై రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారం పడకుండా బిఆర్ఎస్?పార్టీ పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఇఆర్సీని ఒప్పించి విజయం సాధించినందుకు సంబరాలు నిర్వహించారు.అ పార్టీ శ్రేణులు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం సంబరాలు నిర్వహించి మిఠాయి లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం పాలాభిషేకం నిర్వహించి ఆ తరువాత టపాసులు కాల్చి నాయకులు కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలపై భారీ విద్యుత్ చార్జీలు మోపకుండా ఈ ఆర్ సికి తమ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ఆపడంలో విజయం సాధించిన వర్కింగ్ ప్రెసిడేంట్ కేటీఆర్ కు మా మాజీ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ మీడియా సమావేశంలో దాదన్న గారి విఠల్ రావు మాట్లాడుతూ,గత పది సంవత్సరాలలో కేసిఆర్ విద్యుత్ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా కరెంటు ప్రజలకు జీవనాడిగా ముందుకెళ్లారు అని గుర్తు చేశారు.ప్రజలకు 24 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేసి ఉచిత కరెంటు పరిశ్రమలకు నిరంతర కరెంటు ఇవ్వడం వలన మన రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి నాలుగు రేట్లు పెరిగిందని అట్లాగే పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. తెలంగాణను అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు: రామ్ కిషన్ రావు, సిర్పరాజు,సుధాం రవిచందర్,దండు శేఖర్,సత్యాప్రకష్, మురళి,నవేద్ ఇక్బాల్,నీలగిరి రాజు, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే దన్పాల్

**నాణ్యతతో,త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లు,అధికారులకు ఆదేశం..**






**కబురు న్యూస్,ఇందూర్ నగరం,అక్టోబర్ 30 :**
27వ డివిజన్ ఆనంద్ నగర్,9వ డివిజన్ ఓల్డ్ నాగారం,41వ డివిజన్ చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,మున్సిపల్ నగర మేయర్ నీతూ కిరణ్ పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,జనరల్ ఫండ్ ధ్వరా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగింది.నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు తగిన నిధులు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి,ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.నగర అభివృద్ధికి 100 కోట్లు ప్రతేక నిధులు విడుదల చేయాలనీ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,గెలిచి పదినెలలు గడుస్తున్న ఎమ్మెల్యేగా తనకు రావలిసిన సొంత నిధులు కూడా రాలేదని అన్నారు వెంటనే వాటిని కూడా విడుదల చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెల్డింగ్ నారాయణ,సాయి వర్ధన్,బుర్గుల ఇందిర,వినోద్ బిజెపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..**

**కబురు న్యూస్,ఇందూర్ నగరం,అక్టోబర్ 30 :**
నిజామాబాదు అర్బన్ నియోజకవర్గ ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,హిందూ పండుగలలో ప్రతి ఒక్క పండుగకు ఒక్కో ప్రత్యేకత ఉండటం హిందూ ధర్మ గొప్పతనమని,భారతదేశం మొత్తం చిన్న,పెద్ద తేడా లేకుండా కుల,మతాలకు అతీతంగా దీపావళి పండుగ జరుపుకుంటారని అన్నారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఈ పండుగను భక్తి శ్రద్దలతో ఆ మహాలక్ష్మి అమ్మవారికి పూజలు చేయడం నోములు నోచుకోవడం అనవాయితీగా వస్తుందని,చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ దీపావళి పండుగ జరుపుకుంటారని అన్నారు.దీపావళి పార్వదిననా ప్రతి ఇళ్ళ లక్ష్మీ కాంతులతో విరాజిళ్ళుతుందని,ఆ వెలుగులు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో,సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ప్రజలందరు బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకొని ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా,దీపావళి పండుగను అంగరంగా వైభోవంగా నిర్వహించుకోవాలని సూచించారు.



# అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రైస్ మిల్లర్లు



**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 30**
జిల్లా నూతన అదనపు కలెక్టర్గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన వి. విక్టర్ ను బుధవారం ఆయన కార్యాలయంలో రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు పప్పుల రాజేంద్రప్రసాద్, యూనియన్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంతోష్ గుప్తా, ఎల్లారెడ్డి, సుదర్శన్, లక్ష్మణ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత లోపం..



**- నిర్మాణ పనులపై అధికారుల పర్యవేక్షణ కరవు**



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 30**
బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీని నాసిరకం పనులు చేపడుతున్న సంబంధిత అధికారులు పనులపై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ ధనం వృధా అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ నిర్మాణంలోనే ఇసుక కనిపించడంతో పలుచోట్ల వాటిని మూసివేసేందుకు అతుకులు వేస్తున్న దృశ్యం అందరికీ కనిపిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పట్టణాన్ని అందంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వంచే నిధులు తీసుకువచ్చి పనులు చేస్తున్న క్షేత్రస్థాయిలో పట్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో మున్నాలకే డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుతున్నాయని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని, నాసిరకం నిర్మాణ పనులు చేపట్టే గుత్తి దారులపై చర్యలు చేపట్టాలని అభిప్రాయపడుతున్నారు.

# సుప్రీం తీర్పును రద్దు చేయాలని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 30**
ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం మాల మహానాడు నాయకులు సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం ఇచ్చిన తీర్పు వల్ల అన్నదమ్ముల వలె ఉన్న ఎస్సీ ఉప కులాలను విడదీసి రాజకీయ కుట్రలో భాగంగానే సుప్రీంకోర్టును పక్కదోవ పట్టించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేసిందని, ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం తీర్పును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ప్రవీణ్ కుమార్, మల్లూరు సాయిలు, మేకల సాయిలు,వినోద్ కుమార్, ప్రశాంత్, మన్నే చిన్న సాయిలు, శివయ్య, నాగభూషణం, జగన్ మోహన్, రవి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీలో చేరిన యువకులు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 30**
బాన్సువాడ పట్టణానికి చెందిన పలువురు యువకులు బుధవారం అధ్యక్షుడు సయ్యద్ ఖాన్ సమక్షంలో ఎంఐఎం పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు ఖలీల్, సమీర్, కైఫ్, కాజా, నాయకులు నవాబ్, షరీఫ్,అబ్దుల్ రహీం, లయాక్,హుస్సేన్, ఫిరోజ్, అహ్మద్,కృష్ణ, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పక్కగా చేపట్టాలి... చైర్మన్ జంగం గంగాధర్



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 30**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు పక్కాగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్యుమారెటర్స్, సూపర్వైజర్స్ సమగ్ర సర్వే చేపట్టేటప్పుడు ఇంతకు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ శ్రీహరి రాజు, అధికారులు కిషన్, వెంకటరమణ, మేనేజర్ మల్లికార్జున్, ఏఈ శ్రీకాంత్, తుల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు...









**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్ 30..**
బోధన్ పట్టణంలోని ఇందూర్ ప్రైమరీ స్కూల్ లో బుధవారం దీపావళి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ దీపావళి పండుగ చెడుపై మంచిని సాధించిన విజయానికి చిహ్నంగా, చీకటిని పారద్రోలుతూ, వెలుగులు తెచ్చే పండుగగా, దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. దీపావళి మీ అందరి ఇళ్లల్లో ఆనందాలను, సిరులను కురిపించాలని కోరుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా మీ ఇళ్లలో పూజలు చేయాలని, దీపాలను వెలిగించాలని, క్రాకర్స్ కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్నారులకు పక్కనే పెద్దవారు ఉండి, కాకర వత్తులు, చిచ్చుబుడ్లు, భూచక్రాలు లాంటి వాటిని కాల్చే సమయంలో, పేరెంట్స్, పెద్దవాళ్లు దగ్గరుండి జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్రాకర్స్ మితంగా కాల్చాలని, ఎక్కువ మోతాదులో కాల్చకూడదని కాల్చినచో, గాలి కాలుష్యం, ధ్వని కాలుష్యం జరిగి పర్యావరణానికి హాని జరుగుతుందని తెలిపారు. వేడుకల సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలు, విద్యార్థులు, నాటికలు, నృత్యాలు చేశారు. ఎకో ఫ్రెండ్లీ దివాలి కొటేషన్స్ విద్యార్థులు చార్ట్ ల పైన చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల గెలుపు కొరకు సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి... మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్





**కబురు న్యూస్ నాందేడ్ అక్టోబర్ 30**
శాసనసభ ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలెట్ అన్నారు. బుధవారం నాందేడ్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశంలో ఎన్నికల కోఆర్డినేటర్లకు ఎన్నికలపై పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజలను ఎంతో చైతన్యం చేశారని, బిజెపి పార్టీ కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయంగా ఎదిగేందుకు మాత్రమే క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీ చేస్తున్న విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి కునాల్ చౌదరి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, నాయకులు ఫయీం, జిల్లా అధ్యక్షులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యంబిబిఎస్ కోర్సు సీటు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్30..**
ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ ఆద్వర్యంలో యంబిబియస్ కోర్సులో సీటు సాధించిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యంబిబిఎస్ కోర్సులో సీటు సాధించిన సాయి నిహార, సాయి శ్వేతశ్రీ లకు బుధవారం బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ ఈశ్వర్, కో కన్వీనర్, పాండు, రవి, దేవేందర్, కారం స్వామి, సలహాదారులు వెంకటి, సూర్యకాంత్, వివిధ మండలాల నాయకులు శ్యాం, రాహుల్, సాయిలు, ఆలోకు, సాయిచరణ్, పవన్, గౌతం తదితరులు ఉన్నారు.

## మిల్లర్లు ధాన్యంకు బ్యాంక్ పూచికతు ఇవ్వాలి:.. జిల్లా కలెక్టర్








**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 30**
ప్రభుత్వ ఆదేశాల మేరకు 2024-25 సంవత్సరానికి వరి ధాన్యాన్ని తీసుకునే ప్రతి మిల్లర్ వ్యక్తిగత బ్యాంక్ పూచీకతు తప్పనిసరిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రైస్ మిల్లర్ లతో దాన్యం కేటాయింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని తొందరగా మిల్లులో దించుకోవాలన్నారు. అలాగే మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా మేనేజర్ రాజేందర్, డి.సి.ఎస్.ఓ.నరసింహారావు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్మికులకు బట్టలు, స్వీట్లు పంపిణీ...





**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్30..**
బోధన్ పట్టణంలోని గంజ్ లో గల మార్కెట్ కమిటీ లో పనిచేస్తున్న కార్మికులకు బట్టలు,స్వీట్లు పంపిణీ చేశారు. దీపావళి పండుగ పురస్కరించుకొని బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్య దాము చేతుల మీదుగా బట్టలు, మిఠాయిలు అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్ నాథ్ రావు, కార్యాలయం సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## సాలూర చెక్ పోస్ట్ వద్ద మత్తు పదార్థాలు స్వాధీనం...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్ 30..**
బోధన్ డివిజన్ లోని సాలూర అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద మత్తు పదార్థాలు పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సాలూర అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద అనుమానాస్పద మత్తు పదార్థాలు అధికారులు పట్టుకోవడం జరిగింది. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా సాలూర చెక్ పోస్ట్ వద్ద రూరల్ పోలీసులు బోధన్ నుండి మహారాష్ట్ర వెళుతున్న బస్సును తనిఖీ చేయగా అందులో ఉన్న వ్యక్తిని అనుమానస్పదంగా గుర్తించారు. అనుమానస్పద వ్యక్తి దగ్గర ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో మత్తు పదార్థాలు బయటపడ్డాయి. అనుమానాస్పద మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకుని, మత్తు పదార్థాలను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ పేర్కొన్నారు.

## సమగ్ర సర్వే కు శిక్షణ కార్యక్రమం...





**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్30..**
బోధన్ పట్టణంలో సమగ్ర సర్వే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి భవనంలోని ఆడియటోరియంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఐఏఎస్ అధ్యక్షతన బోధన్, సాలూర మండలాలకు చెందిన ఎన్యూమలెటర్స్, అంగన్వాడీ సూపర్ వైజర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలను ఎలా చేపట్టాలో క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్లు విఠల్, శశిభూషణ్, ఎంపిడీఓ బాల గంగాధర్, వ్యవసాయ అధికారి సంతోష్, ఎంపీఓ మధుకర్, అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను అరికట్టండి

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,అక్టోబర్ 30 :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన మాదకద్రవ్యాల నిరోధం పై ముద్రించిన పోస్టర్లను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని శ్రీమతి డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ అంకిత్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీ అంకిత్ మాట్లాడుతూ డ్రగ్స్,మాదకద్రవ్యాలు,కల్తీ కల్లు,అన్ని రకాల నార్కోటిక్స్ పై జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో,పాఠశాలల్లో,కళాశాలలో,విస్తృతంగా అవగాహన కల్పిస్తూ,మాధక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడానికి సంబంధిత శాఖలైన పోలీసు,విద్యాశాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,పంచాయతీరాజ్ శాఖల న్నింటిని సమన్వయ పరిచే బాధ్యత వైద్యశాఖ తీసుకోవాలని తెలియజేశారు. రోజురోజుకు మాదక ద్రవ్యాలకు,డ్రగ్స్ కు బానిసలు అవుతున్న యువత జీవితాల్లో మార్పు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ మాట్లాడుతూ,అదనపు కలెక్టర్ సూచనలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో పాఠశాలను,కళాశాలలో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసంక్రమిక వ్యాధుల మరియు మానసిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారులు వినీత్ రెడ్డి,రవితేజ,జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు,స్వామి సులోచన,ఎన్ సి డి కోఆర్డినేటర్ వెంకటేష్, హెచ్ ఈ ఓ నాగరాజు పాల్గొన్నారు.



# పాడి పరిశ్రమకు ప్రభుత్వం ఇతోధిక తోడ్పాటు





- రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి..
- ఎమ్మెల్యే,కలెక్టర్లతో కలిసి సారంగాపూర్ విజయ డెయిరీ సందర్శన..
- విజయ పాలనే వినియోగించాలని విజ్ఞప్తి..




**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 30 :**
పాడి రంగంపై ఆధారపడిన రైతులకు మేలు చేకూర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమకు ఇతోధికంగా తోడ్పాటును అందిస్తోందని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రూ. 50 కోట్ల నిధులను విడుదల చేశారని,వీటికి అదనంగా మరో రూ.10 కోట్లను జతచేసి పాడి రైతుల పాత బకాయిలను చెల్లించడం జరిగిందని తెలిపారు.బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి చైర్మన్ అమిత్ రెడ్డి బుధవారం సారంగాపూర్ లోని విజయ పాల డెయిరీ కేంద్రాన్ని సందర్శించారు. పాల సేకరణ, విక్రయాల తీరు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాల శీతలీకరణ ప్రక్రియను పరిశీలించి,పాడి రైతులతో భేటీ అయ్యి వారి సమస్యలను ఆలకించారు.ఈ సందర్భంగా సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి మాట్లాడుతూ,ఆశించిన స్థాయిలో పాల విక్రయం జరగని కారణంగా విజయ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న రైతులకు బిల్లుల చెల్లింపులలో కొంత జాప్యం జరుగుతోందని అన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పాడి పరిశ్రమకు బాసటగా నిలిచి పాడి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తోందన్నారు.ఇందులో భాగంగానే జైళ్లు,ఆలయాలు,ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు తదితర వాటిలో విజయ డెయిరీ పాలనే వినియోగించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడంతో పాల విక్రయాలలో గణనీయంగా వృద్ధి ఏర్పడిందని అన్నారు.అయినప్పటికీ ఇంకనూ విజయ డెయిరీ పాల విక్రయాలు మరింతగా పెరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే సంస్థ నష్టాలను అధిగమించి పాడి రైతులకు లాభాలు పంచగలుగుతుందని తెలిపారు. ఏమాత్రం కల్తీకి ఆస్కారం లేకుండా స్వచ్ఛతకు మారుపేరు అయిన విజయ డెయిరీ పాలనే అన్ని వర్గాల ప్రజలు విరివిగా వినియోగించేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, ఈ దిశగా రైతు సంఘాల ప్రతినిధులు సైతం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి రోజు విజయ డెయిరీ యూనిట్ల ద్వారా 4.40 లక్షల లీటర్ల పాలను సేకరిస్తుండగా,3.20 లక్షల లీటర్ల పాల మాత్రమే అమ్మకం అవుతున్నాయని తెలిపారు. మిగులు పాలను మిల్క్ పౌడర్ గా, వెన్నగా మార్చేందుకు చిత్తూరు జిల్లాకు పంపించాల్సి వస్తుండడం వల్ల సంస్థపై ఆర్థిక భారం పడుతోందన్నారు.దీనికితోడు దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణాలో పాడి రైతులకు అత్యధిక ధర చెల్లించడం జరుగుతోందన్నారు.పొరుగునే ఉన్న మహారాష్ట్రలో లీటరు పాలకు అక్కడి ప్రభుత్వం కేవలం రూ. 23 మాత్రమే ధర చెల్లిస్తోందని,తెలంగాణలో పాడి రైతులకు దాదాపు రెట్టింపు స్థాయిలో రూ. 39 ధర అందిస్తున్నామని చైర్మన్ అమిత్ రెడ్డి వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ పాడి రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, వారికి లాభాలు అందించాలనే దిశగా సమాఖ్య కృషి చేస్తోందని, ప్రభుత్వ తోడ్పాటుతో త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమకు నష్టాలను నివారిస్తూ, లాభాల బాటలో పయనింపజేసేందుకు ఎలాంటి చర్యలు చేపడితే బాగుంటుందో రైతు సంఘాలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,జిల్లాలో వినియోగం అవుతున్న పాలలో కేవలం పది శాతం మాత్రమే విజయ డెయిరీ పాలను వినియోగిస్తున్నారని అన్నారు. పాడి రైతులు తోడ్పాటును అందిస్తే ఈ సంస్థ నష్టాలను అధిగమించి, లాభాలు పంచగలుగుతుందని సూచించారు.ముల్కనూరులో రైతులు సమాఖ్యగా ఏర్పడి సమిష్టి కృషితో సత్ఫలితాలు సాధించారని,అదే స్ఫూర్తితో జిల్లాలోని పాడి రైతులు కూడా కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా విజయ డెయిరీ పాలు స్వచ్ఛతకు మారుపేరు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ,వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని,తద్వారా విక్రయాలు గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు.విజయ డెయిరీ సంస్థ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు.కాగా,పాల వినియోగం జరిగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విజయ డెయిరీ పాలనే వినియోగించాలని శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి సూచించారు.విజయ డెయిరీ సంస్థ ఇబ్బందులను అధిగమించేలా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.స్వేచ్ఛా విఫణిలో విక్రయించే పాలలో కల్తీ జరుగుతున్న ఉదంతాలు అనేకం వెలుగు చూస్తున్నాయని,పిల్లల అనారోగ్యాలకు కల్తీ కారణమవుతోందని ఆందోళన వెలిబుచ్చారు.కల్తీకి అవకాశం లేకుండా శుద్ధమైన విజయ పాలను పాలను ప్రజలు వినియోగిస్తూ పాడి రైతుల అభ్యున్నతికి దోహదపడాలని పిలుపునిచ్చారు.వీరి వెంట రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,సారంగాపూర్ విజయ డెయిరీ యూనిట్ ఉప సంచాలకులు నాగేశ్వర్ రావు,పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జగన్నాథచారి, పాడి రైతుల సంఘం ప్రతినిధులు సురేష్,తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..

**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 30 :**
దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరి జీవితాల్లో కష్టాలు అనే కారుచీకట్లు తొలగిపోయి,చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ,ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఆత్మహత్యలే శరణ్యమా?

**కబురు న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 30 :**
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఫీజు దీక్ష చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానికంగా నగరంలోని ధర్నా చౌక్ వద్ద గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్లనూ విడుదల చేయాలని డిమాండ్ తో నిరసన తెలిపారు.ఫీజు దీక్షకి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతనగా వ్యవహరించగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఈ దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ,ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారికి ఆత్మహత్యలు శరణ్యమా అన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేస్తాం అని హామీ ఇచ్చిన ఇప్పటివరకు పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. ఈ రాష్ట్రంలో లిక్కర్ కి మంత్రి ఉండొచ్చుగానీ సమాజాన్ని మార్చే విద్యా వ్యవస్థకు మాత్రం మంత్రి లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ ఛార్జీలను 3000 వేలకు పెంచాలని అన్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, వీణా, రాజు, వినీత్, అర్పిత, ప్రణయ్, సుజిత్, గోవింద్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడండి

- గుండన్నపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆందోళన
- నల్ల పోచమ్మ ఆలయ భూమిని కబ్జా చేస్తున్న దళారులు-
- దశాబ్దాలుగా అదే భూమిలో నల్ల పోచమ్మకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు




**కబురు న్యూస్, గజ్వేల్ అక్టోబర్ 29,**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గుండన్న పల్లి గ్రామస్తులు తమ గ్రామ నల్ల పోచమ్మ ఆలయ భూమిని కాపాడాలని బుధవారం ఆందోళన చేశారు. గ్రామానికి చెందిన చీదరమైన తిరుపతమ్మ తన భూమిలోని కొంత భాగాన్ని నల్ల పోచమ్మ ఆలయానికి విరాళంగా ఇచ్చిందన్నారు. దశాబ్దాలుగా తిరుపతమ్మ వంశస్థుల నిర్ణయం మేరకు నల్ల పోచమ్మ గ్రామ దేవతను అదే భూమిలోని ఉడుగు చెట్టు కింద ఏర్పాటు చేసి పూజలు చేస్తూ ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకుంటున్నామన్నారు. ఇటీవల కొందరు దళారులు తిరుపతమ్మ భూమిని కరీంనగర్ కు చెందిన విద్యాసాగర్ కు విక్రయింపజేశారని, నల్ల పోచమ్మ ఆలయ భూమి కూడా తిరుపతమ్మ విక్రయించిందంటూ దళారులు గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. 100 సంవత్సరాల నుండి తిరుపతమ్మ కు చెందిన భూమిలోనే నల్ల పోచమ్మ పూజించుకుంటున్నామని భూమిని విక్రయింపజేసిన రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు కూడా తెలుసని, వారు కూడా ఇక్కడ పూజలు చేశారని చెప్పారు. తిరుపతమ్మ భూమి ఇచ్చిన కారణంగా ఆలయాన్ని పటిష్టంగా నిర్మించడం కోసం బేస్మెంట్ వరకు ఆలయ పనులు జరిగాయని, దళారులు వెంకటయ్య, వెంకటేశ్వరరావు, వేణు నల్ల పోచమ్మ భూమిని కబ్జాచేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బుధవారం గజ్వేల్ సిఐ నల్ల పోచమ్మ ఆలయంలో ఉన్న ప్రదేశం కి వచ్చి గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేశారని, ప్రజా ప్రతినిధులు, నాయకులు నల్ల పోచమ్మ గ్రామ దేవత భూములను కాపాడాలని మాదగారి కుమార్, రంగయ్య, ఫణీంద్రరావు, హనుమంత్ భీములు హనుమంత్, సాయిలు ఇతర గ్రామస్తులు కోరుతున్నారు.

# సీపీఐ బలోపేతం కోసం సంఘటితంగా పని చేయండి.

- సీపీఐ జిల్లా నాయకత్వానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచన.




**కబురు న్యూస్, కరీంనగర్ అక్టోబర్ 30**
100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న భారత కమ్యునిస్టు పార్టీ.సీపీఐ.బలోపేతం దిశగా జిల్లా నాయకత్వం కలిసి కట్టుగా,సంఘటితంగా ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సూచించారు.

బుధవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశమునకు ముఖ్య అతిథులుగా హాజరైన సాంబశివ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ,ప్రణాళిక సిద్ధం చేసుకొని అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకొని వారికి అన్ని వేళలో అందుబాటులో నాయకత్వం ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం మూలంగా వారు పార్టీ కి ఆకర్షితులు అవుతారని,పార్టీ విస్తరణ కోసం దోహద పడుతుందని అన్నారు.

1925 లో ఆవిర్భవించిన సీపీఐ వచ్చే నెల డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొనున్నదని,వంద ఏండ్ల వీరోచిత పోరాట చరిత్రను,త్యాగాలను,విజయాలను ప్రజలకు వివరించాలని,అన్ని శాఖల్లో ఘనంగా సంబరాలు నిర్వహించుకోవాలని,సభలు,సమావేశాలు,ర్యాలీలు,సెమినార్లు నిర్వహించాలని సాంబశివ రావు పిలుపునిచ్చారు.

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీం నగర్ జిల్లా కు ఉద్యమాల చరిత్ర ఉందని,బద్దం ఎల్లారెడ్డి ,అనభేరి ప్రభాకర్ రావు లాంటి గొప్ప కమ్యూనిస్టు యోధులు చరిత్రను సృష్టించారని, సీపీఐ ని జిల్లాలో విస్తృత పరిచారని అలాంటి మహనీయుల ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకపోవడాని జిల్లాలో పూర్వ వైభవాన్ని సంతరించుకునే విధంగా జిల్లా నాయకత్వం పట్టుదలతో కృషి చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,అందె స్వామి, టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మీ,బత్తుల బాబు,కసిరెడ్డి సురేందర్ రెడ్డి తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

## సీపీఐ బలోపేతం కోసం సంఘటితంగా పని చేయండి.

- సీపీఐ జిల్లా నాయకత్వానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచన.

**కబురు న్యూస్, కరీంనగర్ అక్టోబర్ 30**
100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న భారత కమ్యునిస్టు పార్టీ.సీపీఐ.బలోపేతం దిశగా జిల్లా నాయకత్వం కలిసి కట్టుగా,సంఘటితంగా ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సూచించారు.

బుధవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశమునకు ముఖ్య అతిథులుగా హాజరైన సాంబశివ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ,ప్రణాళిక సిద్ధం చేసుకొని అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకొని వారికి అన్ని వేళలో అందుబాటులో నాయకత్వం ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం మూలంగా వారు పార్టీ కి ఆకర్షితులు అవుతారని,పార్టీ విస్తరణ కోసం దోహద పడుతుందని అన్నారు.1925 లో ఆవిర్భవించిన సీపీఐ వచ్చే నెల డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొనున్నదని,వంద ఏండ్ల వీరోచిత పోరాట చరిత్రను,త్యాగాలను,విజయాలను ప్రజలకు వివరించాలని,అన్ని శాఖల్లో ఘనంగా సంబరాలు నిర్వహించుకోవాలని,సభలు,సమావేశాలు,ర్యాలీలు,సెమినార్లు నిర్వహించాలని సాంబశివ రావు పిలుపునిచ్చారు.సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీం నగర్ జిల్లా కు ఉద్యమాల చరిత్ర ఉందని,బద్దం ఎల్లారెడ్డి ,అనభేరి ప్రభాకర్ రావు లాంటి గొప్ప కమ్యూనిస్టు యోధులు చరిత్రను సృష్టించారని, సీపీఐ ని జిల్లాలో విస్తృత పరిచారని అలాంటి మహనీయుల ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకపోవడాని జిల్లాలో పూర్వ వైభవాన్ని సంతరించుకునే విధంగా జిల్లా నాయకత్వం పట్టుదలతో కృషి చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

# నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం పరిశీలన



– పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతీయ నగర్ డివిజన్ పరిధిలోని బీడీఎల్ కాలనీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. త్వరలోనే సబ్ స్టేషన్ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుతో భారతి నగర్, రామచంద్రపురం డివిజన్ల పరిధిలో మెరుగైన విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నగేష్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఐకేపీ ఏపీఎం నరేందర్



**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రం జిన్నారం గ్రామంలో, ఊట్ల రెండు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిన్నారం మండల ఐకేపీ ఏపీఎం నరేందర్ బుధవారం ప్రారంభించారు. రైతుల నుండి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కేంద్రాలను ప్రారంభించిందని అన్నారు. దళారుల చేతిలో మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, రాజు గౌడ్, కోరబోయిన నరేష్, మాజీ సర్పంచ్ శివరాజ్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, ఎనగండ్ల నరేందర్ గౌడ్, జనార్ధన్ గౌడ్, సుధాకర్, శంకరయ్య, పల్నాటి భాస్కర్, ఎర్రవల్లి ప్రవీణ్, సంజీవ, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట చేనులో కొండచిలువ కలకలం...

– భయభ్రాంతులకు గురైన రైతన్నలు..

**కబురు న్యూస్,వీణవంక, అక్టోబర్ 30.**
వీణవంక మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి శివారు పరిధిలో బుధవారం ఓ రైతుకు చెందిన వరి పంట చేను కోస్తుండగా అకస్మాత్తుగా హార్వెస్టర్ ఆగిపోగా, డ్రైవర్ బండి దిగి చూడగా ఒకేసారి కొండచిలువ ఇరుకుంది. దాన్ని చూసినా డ్రైవరు, రైతులు భయానికి గుర్రై,ప్రక్క రైతులను పిలచి రైతులు అందరూ కలిసి పెద్ద కర్ర సహాయంతో, పంట చేను కొండ చిలువను తీసి పక్కకు వేయడం జరిగింది. అనంతరం మిగతా పంట సేనును కోయడం జరిగింది. అనంతరం రైతులు మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల నుండి వీణవంక చెక్ డ్యాం నిండి ఉండటం వలన ఎస్సారెస్పీ కెనాల్ నుండి వరద నీరు,



కలువల ప్రాజెక్టు నుండి చెక్ డ్యాములకు వరద నీటితో పాటుగా కొండచిలువలు రావడం జరుగుతుందని, కొన్నిసార్లు చెట్ల పైన ఉంటూ, మత్స్య కారులు చాపలు పట్టే క్రమంలో,వలలో చిక్కుకోవడం జరిగిందని,ప్రస్తుతం పంట పొలాలకు రావడం రైతులను భయభ్రాంతులకు గురవుతున్నామని, అటవీ శాఖ అధికారులు కొండచిలువలను నివాస ప్రాంతాలను గుర్తించి, వాటిని పట్టుకొని,అటవీ ప్రాంతాలలో,జనాలకు దూరంగా వదిలివేయాలని రైతులు కోరుతున్నారు.

# జమ్మికుంటలో రోడ్లపైనే వాహనాల పార్కింగ్...

– చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు...
– తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేల్పూరి రాము...

**కబురు న్యూస్, జమ్మికుంట అక్టోబర్ 30**
జమ్మికుంట పట్టణంలో రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని, జమ్మికుంట ప్రధాన రహదారి లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద పార్కింగ్ కు అనువైన స్థలం లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే ప్రజలు రహదారుల పైనే తమ తమ వాహనం నిలుపుతున్నారని దీంతో ఆ రహదారి గుండా వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు రాము అన్నారు. జమ్మికుంటలో ఆదివారం మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట పట్టణానికి వ్యాపారం కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నిత్యం వందలాది గ్రామాల ప్రజలు పలు అవసరాల నిమిత్తం జమ్మికుంటకు రాకపోకలు సాగిస్తుంటారని దీంతో జమ్మికుంట పట్టణంలో ఎక్కడ



చూసినా వాహనాల రద్దీ ఎక్కువగా అనిపిస్తూ ఉంటుందని అన్నారు. జమ్మికుంట గాంధీ చౌక్ నుంచి మోత్కులగూడెం చౌరస్తా వరకు వాహనాల రద్దీ మరి ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కన పార్కింగ్ సౌకర్యం లేకుండా నిర్మాణం చేసుకున్న శ్రీరామ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వచ్చే వారు తమ వాహనాలను రోడ్లపైనే నిలుపుతుండడంతో ఆ రహదారుల గుండా ప్రయాణం సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు రోడ్లపై



వాహనాలను నిలుపుతున్న విషయంపై అంటి ముట్టనట్లు వ్యవహరించడంతో పాటు పోలీస్ అధికారులు సైతం ట్రాఫిక్ నియంత్రణను గాలికి వదిలేయడంతో వాహనదారులు ఇష్టానుసారం వాహనాలను నడిరోడ్డు పైనే పార్కింగ్ చేస్తున్నారని అన్నారు. మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు స్పందించి రహదారిపై వాహనాలను పార్కింగ్ చేయకుండా నియంత్రిస్తే ఆ రహదారి గుండా ప్రయాణం సాగించే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు.

# తొలి పొద్దు సాక్షిగా,వీణవంక నడిబొడ్డున ఇసుక ట్రాక్టర్ల ప్రయాణం..

– పట్టించుకోని అధికారులు,ఇష్ట రాజ్యాంగ ఇసుక అక్రమ వ్యాపారం

**కబురు న్యూస్, వీణవంక, అక్టోబర్ 30.**
వీణవంక మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాలైన ఇప్పలపల్లి, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రభుత్వ ఇసుక రీచ్ లు ఉండగా, ప్రైవేటు వ్యక్తుల ఆజామాషితో ట్రాక్టర్ యజమానులు ఇష్ట రాజ్యాంగ, మానేరు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తూ, మూడు పువ్వులు, ఆరుకాయలుగా, ఇసుక వ్యాపారాన్ని కన్నుల పండుగగా జరుపుతున్నారు. కొండపాక పోతిరెడ్డిపల్లి గ్రామాల నుండి ఇసుక రాత్రి సమయంలో జమ్మికుంట, కమలాపూర్ మీదుగా హనుమకొండ కు తరలిస్తున్నారు. చల్లూర్, ఇప్పలపల్లి, మల్లారెడ్డిపల్లి,గ్రామాల నుండి కిష్టంపేట, చల్లూరు





మీదుగా గద్దపాక నుండి కేశవపట్నం కు తరలిస్తున్నారు. కోర్కల్ మానేరు తీరం నుండి మైనర్ల డ్రైవర్లుగా, ఫోన్ మాట్లాడుతూ,అల్చల్ చేస్తూ, రెడ్డిపల్లివయా,రామకృష్ణాపూర్, వీణవంక బస్టాండ్ మీదుగా కేశవపట్నం, హుజురాబాద్ కు ఇసుకను తరలిస్తూ అక్రమార్జనకు, తేర లేపుతున్నారు. అక్రమ ఇసుక వ్యాపారం వెనుక అధికారుల కనుసన్నాలలో జరుగుతున్నట్లుగా గుసగుసలాడుతున్నారు. తొలి పొద్దు సాక్షిగా బుధవారం ఉదయం ఆరున్నర గంటలకు బస్టాండ్ వద్ద రెండు టాక్టర్లు వరుసగా అతివేగంగా స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు,మైనింగ్ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు వెంటనే మేల్కొని ఇసుక ట్రాక్టర్ల అక్రమ రవాణాను అరికట్టాలని, పకృతి సంపాదనను కాపాడి, పకృతి విధ్వంసాన్ని అరికట్టాలని, మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టలు బహుకరించిన

– నీరుడి మహేష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు
– సామాజిక సంఘ సేవకుడు

**కబురు న్యూస్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్ళకాత్వ గ్రామానికి చెందిన ఒగ్గు సత్యనారాయణ కూతురు వివాహానికి పుస్తె మెట్టెలు అందించిన రాళ్ళకాత్వ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నీరుడి మహేష్ ముదిరాజ్, సామాజిక సంఘ సేవకుడు తనవంతుగా పుస్తెమెట్టలు అందజేయడం జరిగింది.
గ్రామంలో పేదవారికి పెళ్లిలకు పుస్తెమెట్టలు, ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ సమాజంలో బడుగు బలహీన వర్గాలను సామాజికంగా ఆర్థికంగా ఆదుకొని వారి కన్నీటిని తూర్చడం కోసం మరి ముఖంలో చిరునవ్వులు చిందించే విధంగా ప్రజల సుఖ సంతోషాలతో ఉండడం కోసం నేను



సంపాదించిన డబ్బు నుండి కొంతమంది పేదలకు ఖర్చు పెడుతూ వారి ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్నాను, పేదింటి ఆడబిడ్డలకు నా వంతుగా పెళ్లిళ్లకు పుస్తెమెట్టలు ఆర్థిక సహాయం అందించడం, సామాజిక కార్యక్రమాలు చేయడం వల్ల నాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది,
ఈ కార్యక్రమంలో జింక గణేష్, రాము, అనిల్, మహమ్మద్, శ్రీనివాస్, ప్రవీణ్, మెట్టు, మనోహర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై ఒక రోజు శిక్షణా తరగతి





– జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
ఈ రోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు నూతన చట్టాలు వాటి అమలు పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ.. నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి ఎన్ ఎస్ ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం-2023 పై జిల్లాలలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇది వరకే శిక్షణ ఇచ్చామని జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి ఎన్ ఎస్ ఎస్) భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో, శిక్షలలో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు ఈ కొత్త చట్టాలు వీలుగా ఉంటాయన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.టి. రఘునాథ్ స్వామి.



కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ 30 అక్టోబర్



కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శనలో డా. స్వామి అన్ని రికార్డులను పరిశీలించి,తెలంగాణ డయాగ్నస్టిక్ మినీ హబ్‌లో ఎక్స్-రే, ఈ సి జి మరియు యు.ఎస్.జి (అల్ట్రాసౌండ్) సేవలను సమీక్షించారు. యు ఎస్ జి స్కానింగ్ కోసం, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల కోసం ( ఏ ఎన్ జి ), అధిక సంఖ్యలో రాకపోకలను దృష్టిలో ఉంచుకుని, డా. స్వామి మినీ హబ్ మేనేజర్ కి బ్యాచ్ వారీగా అపాయింట్‌మెంట్లు ఇవ్వాలని సూచించారు.ఈ విధానం టీడీ మినీ హబ్‌లో రద్దీ తగ్గించి, రోగులకు మరింత సులభంగా మరియు సమర్థవంతంగా సేవలను అందించడానికి తోడ్పడుతుంది అని ఆదేశించారు.జనాభా ఆరోగ్యానికి మెరుగైన సేవలు అందించడంలో ఆరోగ్యశాఖ కట్టుబడి ఉన్నదని డా. రఘునాథ్ స్వామి పునరుద్ఘాటించారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్

## - దివాళీ లక్కీడ్రా ...

కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 30








ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ సికింద్రాబాద్ విక్రయ విభాగం తమ వద్ద నమోదైన కస్టమర్లను ప్రోత్సహించడానికి దీపావళి, క్రిస్మస్,సంక్రాంతి సందర్భంగా ఆయా ప్రాంతాలలో పని చేస్తున్న డీలర్ల వద్ద గ్యాస్ ఉపకరణాలు స్టౌ,సిలిండర్ ట్రాలీ,యాప్రాన్ లాంటి వస్తువులు కొనుగోలు చేస్తే డ్రా ద్వారా విజేతలకు 25 గ్రాముల వెండి నాణేలు అంద చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.యే దీవాలి చాందనే వాలే కార్యక్రమం కింద ఎప్రిల్ ఒకటి నుండి సెప్టెంబరు మాసం వరకు ఇండేన్ యల్పీజి డీలర్ల వద్ద స్టౌ ఇతర ఉపకరణాలు పొందిన కస్టమర్ వివరాలను డ్రాప్ బాక్స్ లో వేసి సికింద్రాబాద్ ఇండేన్ డివిజనల్ కార్యాలయం వేదికగా ఏక కాలంలో నూట డెబ్బై మంది డీలర్లతో జూమ్ సమావేశం నిర్వహించి డ్రా కొనసాగించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఓసియల్ తెలంగాణ ఆంధ్ర జనరల్ మేనేజర్ యోగా రాణి సురేశ్ మాట్లాడుతూ కస్టమర్లకు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో అత్యంత నాణ్యమైన ప్రమాణాలతో తయరైన గ్యాస్ స్టౌలు,సిలిండర్ ట్రాలీ,యాప్రాన్ తదితర గ్యాస్ ఉపకరణాలు ఎంపిక చేసిన వెండార్ల ద్వారా డీలర్లకు అందిస్తున్నామని తెలిపారు... ఈ గత ఎప్రిల్ నుండి సెప్టెంబర్ మాసం వరకు స్టౌలతో సహా కనెక్షన్లు పొందిన వారిని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణలోని ఎంపిక డీలర్ల వారిగా డ్రా నిర్వహించి ఎంపికైన కస్టమర్ కు సిల్వర్ కాయిన్ అందిస్తున్నామని తెలిపారు.పాత స్టౌ వాడుతున్న వారు హై థర్మల్ ఎనర్జీ స్టౌలు కొనగోలు చేయాలి ఆకర్షణీయమైన డిస్కౌంట్ వర్తచడంతో పాటు క్రిస్మస్ సందర్భంగా జరిగే మరో డ్రాకు అర్హులని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సికింద్రాబాద్ డివిజనల్ హెడ్ సీతేష్ కుమార్ మాట్లాడుతూ తమ కంపనీ పండుగల పూట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాని విశేష స్పందన వస్తుందన్నారు.ప్రతి కస్టమర్ డీలర్ల ద్వారా నిర్వహించే ప్రాథమిక భద్రతా తనిఖీ కార్యక్రమానికి సహకరించాలని కోరారు.విధిగా కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబు మార్చాలని,గ్యాస్ లీకేజికి టోల్ ఫ్రీ నంబరు 1906 ఉపయోగించాలని,సిలిండర్ ఎప్పుడూ నిలబెట్టి వుంచాలని,కిచన్ ప్లాట్ ఫాం విధిగా వుండాలని,ప్రమాదనకి కారణమయ్యు ఏ మండే వస్తువు గ్యాస్ సిలిండర్ సమీపంలో వుండొందని కోరారు.ఐఓసియల్ సీనియర్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా యాభై శాతానకి పైగా గ్యాస్ కస్టమర్లు కలిగిన సంస్థ ఐఓసియల్ .అత్యంత ప్రమాణాలు కలిగిన ఉపకరణాలు అందిస్తుందని అవి ఇండేన్ డీలర్ల వద్ద లభిస్తాయని వాటిని ప్రోత్సహించాలని కోరారు.ప్రధాన పండులైన దీపావళి, క్రిస్మస్,సంక్రాంతి వరకు నిర్వహించే ఈ కార్యక్రమలాలో లక్కి డ్రా కొనసాగుతుందన్నారు.

కరీంనగర్ యల్పీజి సేల్స్ ఏరియా డ్రా కార్యక్రమం మంచిర్యాల కేంద్రంగా అధికారి మిట్ట మహేశ్ పర్యవేక్షణలో జరిగింది.హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీలో అధినేత పి.వి.మదన్ మోహన్ కొనసాగించారు. ఈ సందర్భంగా గ్యాస్ ప్రమాదాలు కస్టమర్ అవగాహన లోపం వల్ల ముఖ్య ప్రమాణాలు పాటించని రబ్బరు ట్యూబు వాడడం వల్లే అని తెలిపారు.ఇందుకోసం ప్రభుత్వం బేసిక్ సేఫ్టీ చెక్ కార్యక్రమాలు డెలివరీ సిబ్బంది ద్వారా నిర్వహించి ఎనమిది అంశాలతో కూడి ప్రశ్నావళి ద్వారా గ్యాస్ వాడే పరిస్థితులు తెలుకుంటున్నామని తెలిపారు.సురక్ష రబ్బరు ట్యూబు వాడాలని కాలపరిమితి ఐదు సంవత్సరాలుగా వుంటుందన్నారు.విధిగా ప్రాథమిక భద్రతా తనిఖీ నిర్వహించాలని డెలివరీ సిబ్బందిని కోరాలని సూచించారు.హుజురాబాద్ అంబుజా గ్యాస్కు చెందిన గోపాలపురం నివాసి ప్రచిసియా ప్రాచి వెండి నాణేన్ని విజేతగా పొందారు.తెలంగాణ వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో అధికారులు నాయక్,లలితా పరమేశ్వరి,వి.ఆర్ రెడ్డి,సీనియర్ యల్పీజి డీలర్లు శ్రీచరణ్,ఐలారెడ్డి,రమేశ్,రాజ్ మోహన్,ఆనంద్,సత్యనారాయణ గౌడ్,సుభాష్ రావు,వామన్ రావు,సురేందర్ వామన్ రావు ప్రభుతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సర్వే నిర్వహించాలి...

- సర్వే పారదర్శకంగా నిర్వహించాలి...
- ఎంపీడీవో కృష్ణ ప్రసాద్...



కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 30

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వుల మేరకు గ్రామాల్లో ఇంటింటి సర్వే కుల గణన నిర్వహించాలని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ ఎనీమోలెటర్లకు సూచించారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించే కుల గణన ఇంటింటి సర్వే శిక్షణ తరగతులను నిర్వహించారు. గ్రామాల్లోని పంచాయతీ సెక్రెటరీలకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు గ్రామాల్లో జరిగే సర్వేపై శిక్షకులు అమరేందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పారదర్శకంగ గ్రామాల్లో సర్వే నిర్వహించి నవంబర్ 1 నుండి మూడవ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి లిస్టు తయారు చేసుకుని, 6 తేదీ నుండి 18వ తేదీ వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ సదస్సులో ఎంపీఓ కాసగోని ప్రభాకర్, మొలంగూర్ పశు వైద్య అధికారి మాధవరావు, పి ఆర్ ఏ ఈ మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘం సిఎ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# యూనివర్సల్ ఐఐటి హై స్కూల్ లో ముందస్తు దీపావళి సంబరాలు...





- కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్...

కబురు న్యూస్, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి:అక్టోబర్ 30:





పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల ఐన యూనివర్సల్ ఐఐటి పౌండేషన్ హై స్కూల్ లో ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. అశ్వయాజ బహుళ చతుర్దశి అమావాస్య రోజులలో చెడుపై మంచికి విజయంగా చీకటిని ప్రారధోలి వెలుగును నింపటానికి ప్రతీకగా దీపావళి పండగ జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. దీపావళి 31. 10.2024, 1. 11. 20 24 తేదీలలో ఉండగా ముందుగానే 30.10. 20 24 బుధవారం యూనివర్సల్ పాఠశాలలో దీపావళి సంబరాలు జరుపుకోవడం జరిగింది. చిన్నారులు మట్టి ప్రామిధాలు, బియ్యం పిండి గోధుమ పిండితో వారి సృజనాత్మకత ప్రావీణ్యంతో అనేక డిజైన్లలో ప్రామిదాలను మలచి అందంగా అలంకరించి దీపాలు వెలిగించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో టపాసులు చిచ్చుబుడ్డీ లో వెలుగులో ప్రాంగణమంతా దీపావళి పండుగ వాతావరణం వెల్లి విరిసింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్,ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ.... చెడుపై మంచికి విజయ సూచికగా ఈ పండగ అజ్ఞానం అనే చీకటి ప్రారదోలి జ్ఞానం అనే వెలుగును చూసేలా ప్రతి విద్యార్థి ప్రేరణ పొందాలని పండగల ప్రాముఖ్యత వివరిస్తూ విద్యార్థులకు తమ సందేశాన్ని అందించారు.చక్కగా అలంకరించిన విద్యార్థులకు బహుమతులుఅందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం డి ఆర్ ఫౌండేషన్ మహిళలకు అందించిన దీపావళి కానుక



- పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ మాదిరి జైపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు

కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు లో దీపావళి పండుగను పురస్కరించుకొని, పటాన్‌చెరు యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ తన తాతయ్యతో కలిసి స్థానిక మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పటాన్‌చెరులోని మాదిరి జైపాల్ రాజు స్వగృహానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరై, దీపావళి కానుకగా ఇచ్చిన చీరలను సంతోషంగా తీసుకొని ఎండి ఆర్ ఫౌండేషన్ అధినేతను ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బీసీ వెనుకబడిన కులాలకు ప్రభుత్వ పథకాలలో.. చట్టసభల్లో ప్రత్యేక రిజర్వేషన్ను కేటాయించాలి

- బీసీ కమిషన్ నిరంజన్ గారికి మెమొరండం సమర్పించిన
- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్



కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషనర్ జి. నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్ ,తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి రంగు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి,మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మంచు నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బి.సి రిజర్వేషన్ల దామాషా ప్రకారం ఖరారు చేయు బహిరంగ విచారణ కార్యక్రమంలో స్థానిక నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ హాజరై, బీసీలకు ప్రభుత్వ పథకాలలో చట్టసభల్లో రిజర్వేషన్లు ధమాషా ప్రకారం కల్పించాలని తెలియజేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి సందర్భంగాచైర్మన్ దుర్గప్ప అశోక్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో 56% మించి ఉన్న బీసీలు రిజర్వేషన్లలో లోపం వల్ల ఇటు అసెంబ్లీ పార్లమెంట్లో ఉన్నత పదవులు పొందలేకపోతున్నారు. మరియు 16 రాష్ట్రాలలో నుండి ఒక్క బీసీ ఎంపీ కూడా ప్రాతినిధ్యం వహించడం లేదు. కాబట్టి బీసీలకు దమాషా ప్రకారము చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అన్ని రంగాల్లో అనగా విద్య ఉద్యోగ రాజకీయ మరియు ఇతర మౌలిక రంగాలలో బీసీ కులస్తులకు ప్రాధాన్యత పెరిగి వారి ఉన్నతికి సహకరించే వారవుతారని కాబట్టి ఇట్టి సందర్భంగా బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరిగింది.

## టపాసుల దుకాణాల ఏర్పాట్లను పరిశీలించిన హుజురాబాద్ రూరల్ సీఐ వెంకట్

కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 30



దీపావళి పండుగను పురస్కరించుకొని ఏర్పడి చేసిన టపాసుల దుకాణాలను హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని జాతీయ రహదారి పైన అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ పరిశీలించి,ప్రభుత్వ నిబంధనల మేరకు టపాసుల దుకాణాలు నిర్వహించాలని, చిన్న పిల్ల కు విక్రయించరాదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జనసంచారము ఉండే ప్రదేశాలలో దుకాణాలు పెట్టరాదని, అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, సీఐ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోర్టు సిబ్బంది లతీఫ్ హెూంగార్డు సదయ్య తదితరులున్నారు.

# హిందీలో మరో ఛాన్స్ కొట్టేసిన రష్మిక

కబురు సినిమా అక్టోబర్ 30..


దక్షిణాదితోపాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నదని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్థార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు.



# కెన్యాలో ప్రిపరేషన్ వర్క్‌లో రాజమౌళి

కబురు సినిమా అక్టోబర్ 30..

ప్రముఖ దర్శకుడు రాజమౌళి ప్రస్తుతం కెన్యాలో ఉన్నారు. ఇందులోభాగంగా మంగళవారం అంబోసెలి నేషనల్ పార్క్‌లో తీసిన ఓ ఫొటోని షేర్ చేసిన ఆయన తాజాగా ఇన్‌స్టా వేదికగా మరో పోస్ట్ పెట్టారు. అడవికి రారాజుగా పిలిచే సింహం ఫొటోని షేర్ చేశారు. 'క్రిస్ ఫాలోస్ తీసిన సెరెంగేటి (టాంజానియాలోని ఒక ప్రాంతం) రాజు ఫొటో ఇది. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. తన తదుపరి సినిమా లొకేషన్స్ సెర్చ్‌లో భాగంగానే జక్కన్న అక్కడికి వెళ్లారని పలువురు భావిస్తున్నారు. దీంతో ఎంబి 29పై సినీప్రియుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. 'బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం పక్కా', 'షూటింగ్ అప్‌డేట్‌లు కూడా ఇవ్వగలరు', 'మేము కూడా మీతోనే వచ్చేస్తాం సర్' అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక మూవీ విషయానికి వస్తే.. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. విజయేంద్రప్రసాద్ కథ అందించారు. భారీ డ్జెట్‌తో యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఇది సిద్ధం కానుంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జనవరి నుంచి ఈ సినిమా షూట్ మొదలుకానుందని ఇప్పటికే చిత్ర రచయిత ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం లొకేషన్స్ వేటలో పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా కెన్యాలో పర్యటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేశ్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది.



# నయనతారపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ

కబురు సినిమా అక్టోబర్ 30..

అగ్ర కథానాయిక నయనతార జీవితంపై డాక్యుమెంటరీ ఫిల్మ్ సిద్ధమైంది. ఆమె వృత్తి, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దీనిని రూపొందించింది. ఇప్పటికే విడుదలైన ప్రోమో సినీప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈనేపథ్యంలో తాజాగా ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పలు విశేషాలను ఓటీటీ సంస్థ ప్రకటించింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. నవంబర్ 18 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టారు నయనతార. కాలేజీ రోజుల్లో ఆమె పార్ట్‌టైమ్ మోడల్‌గా వర్క్ చేశారు. ఓ సందర్భంలో ఆమెను చూసిన దర్శకుడు సత్యన్ అంతికాడ్.. 'మనస్సిక్కరే'లో నటిగా అవకాశం ఇచ్చారు. తొలుత దానిని తిరస్కరించిన ఆమె చివరకు ఓకే చెప్పారు. 2003లో పరిశ్రమలోకి వచ్చిన నయన్.. మలయాళం, తమిళం, తెలుగులో వరుస చిత్రాల్లో యాక్ట్ చేశారు. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. కెరీర్ పరంగా ఎన్నో అవమానాలు, ఎత్తుపల్లాలు చూశారు. 'నేను రౌడినే' సమయంలో దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి వీరి మధ్య ప్రేమ మొదలైంది. కొన్నేళ్లపాటు ప్రేమించుకున్న నయన్ – విఘ్నేశ్ పెద్దల అంగీకారంతో 2022లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. నయనతార చిన్నప్పటినుంచి పెళ్లివరకూ సాగే ప్రయాణాన్ని ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నారు. పెళ్లి వేడుక డిజిటల్ రైట్స్ కోసం నెట్‌ఫ్లిక్స్ రూ.25 కోట్లు చెల్లించినట్లు సమాచారం. రెండేళ్ల క్రితం దీని ప్రోమో విడుదల చేశారు. నయన గొప్ప నటి మాత్రమే కాదని.. మంచి మనసున్న వ్యక్తి అందులో విఘ్నేశ్ తెలిపారు.




# లక్కీ భాస్కర్ ఓ మంచి సందేశాత్మక చిత్రం

## నిర్మాత నాగవంశీ వెల్లడి

కబురు సినిమా అక్టోబర్ 30..

దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీ భాస్కర్' సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మించారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాగవంశీ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. కొన్ని సినిమాలు తెరకెక్కించిన తర్వాత ఆనందకరమైన ఫీలింగ్ వస్తుంది. అలాంటి ఓ సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత బాగా తీశామనే ఫీలింగ్ వచ్చింది. అందుకే దీనిపై గట్టి నమ్మకంతో ఉన్నాం. ఈరోజు ప్రీమియర్ వేస్తున్నాం. దర్శకుడు వెంకీ అట్లూరితో మాకు మంచి అనుబంధం ఉంది. ఒక దర్శకుడితో రిలేషన్ సెట్ అయితే హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తాం కదా. అదేవిధంగా వెంకీతో నాకు మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది. హిట్ లేదా ఎ÷–లాప్ ఏదైనా మా జర్నీ అలాగే కంటిన్యూ అవుతుంది. థ్రిల్లర్ జానర్‌లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉండే లోపాలు వాడుకొని హీరో ఎదిగే క్రమాన్ని దీనిలో చూపించాం. 1980–90లో ముంబయి ఎలా ఉంది? అప్పటి రోజుల్లో బ్యాంక్స్ ఎలా వర్క్ చేశాయి? స్టాక్ మార్కెట్ ఎలా ఉంది? ఇలాంటి విషయాలతో కొత్త ప్రపంచాన్ని సృష్టించాం. సినిమా మొదలైన 15 నిమిషాల్లోనే ప్రేక్షకులు భాస్కర్‌తో కనెక్ట్ అవుతారు. అతడు గెలవాలని కోరుకుంటారు. ఆ విషయంలో నేను గ్యారెంటీ ఇవ్వగలను. డబ్బు సంపాదించాలనిపించినప్పుడు మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు అనేది ఈ సినిమా. కంటెంట్‌ను బాగా నమ్మాం. విభిన్నమైన కంటెంట్‌కు కమర్షియల్ హంగులు జోడించాం.




ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా చూడలేదు. ప్రేక్షకులకు ఎక్కడా బోర్ కొట్టదు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఒక ఫీల్‌తో వస్తారని నాగవంశీ చెప్పారు. థియేటర్ల సమస్య గురించి మాట్లాడుతూ.. ఈ పండుగకు చాలా సినిమాలు విడుదలవుతున్నాయి. దానివల్ల మల్టీప్లెక్సులు దొరకడం కష్టంగా ఉంది. అన్నిచోట్లా ఇదే పరిస్థితి ఉంది. పరిస్థితులకు అనుగుణంగా సెట్ చేసుకొని ముందుకుసాగాలని అన్నారు. కిరణ్ అబ్బవరం 'క', 'అమరన్' కూడా విజయం అందుకోవాలని కోరుకున్నారు. తమ బ్యానర్‌లో బాలకృష్ణ హీరోగా చేయనున్న సినిమా అప్‌డేట్ గురించి మాట్లాడారు. దీపావళికి అప్‌డేట్ ఇద్దామనుకున్నాం. కాకపోతే సీజీ వర్క్ వల్ల కాస్త లేటు అవుతుంది. పండక్కి అప్‌డేట్ ఇవ్వలేకపోతున్నాం అని నాగవంశీ తెలిపారు.

# ఎన్టీఆర్ ఫ్యామిలీ నుంచి మరో ఎన్టీఆర్ తెరకు పరిచయం చేస్తున్న వైవిఎస్ చౌదరి

కబురు సినిమా అక్టోబర్ 30..

సీతారామరాజు, లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య లాంటి సినిమాలతో డైరెక్టర్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న వైవీఎస్ చౌదరి ఇప్పటికే పలువురు యాక్టర్లను ఇండస్ట్రీకి పరిచయం చేసాడు. తాజాగా సీనియర్ ఎన్టీఆర్ కుటుంబం నుంచి మరో కొత్త నటుడిని అందరికీ పరిచయం చేస్తున్నాడు. దివంగత సీనియర్ ఎన్టీఆర్ కుమారుడు నందమూరి హరికృష్ణ మనవడు (జానకిరామ్ కుమారుడు) నందమూరి తారకరామారావు ఫస్ట్ దర్శన్ వీడియోను వైవీఎస్ చౌదరి షేర్ చేశాడు. ప్రొడక్షన్ నంబర్ 1గా రాబోతున్న ఈ చిత్రాన్ని వైవీఎస్ చౌదరి సతీమణి యలమంచిలి గీత నిర్మిస్తుండటం విశేషం.నందమూరి తారకరామారావు హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు ఫస్ట్ దర్శన్ వీడియో చెప్పకనే చెబుతోంది. నటుడిగా అందరినీ ఇంప్రెస్ చేసేందుకు యాక్టింగ్, ఫైట్స్‌లో శిక్షణ తీసుకోవడంతోపాటు మేకోవర్ కూడా మార్చుకున్నట్టు తాజా లుక్స్‌తో తెలిసిపోతుంది. ఈ చిత్రానికి లెజెండరీ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా.. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు సమకూరుస్తున్నారు. చంద్రబోస్ పాటలు అందిస్తున్నాడు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది.తాజాగా వైవిఎస్ చౌదరి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఎన్టీఆర్‌ను పరిచయం చేశారు. దీంతో ఈ అప్‌కమింగ్ హీరోకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అతని ఎంట్రీని స్వాగతిస్తూ .. జూనియర్ ఎన్టీఆర్ ఆల్ ది బెస్ట్ చెబుతూ పోస్ట్ చేశారు. 'రామ్ సినీ ప్రపంచంలోకి నీ మొదటి అడుగుకు అభినందనలు. సినిమా ప్రపంచం నిన్ను ఆదరించడానికి ఎదురుచూస్తోంది. నువ్వు చేసే ప్రతి ప్రాజెక్ట్ విజయం సాధించాలని కోరుకుంటున్నా. ముత్తాత ఎన్టీఆర్, తాత హరికృష్ణ, నాన్న జానకిరామ్‌ల ప్రేమ, ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉంటాయి. నువ్వు ఉన్నత శిఖరాలకు చేరుకుంటావనే నమ్మకం ఉంది. నీ భవిష్యత్తు దేదీప్యమానంగా ఉండాలి మై బాయ్' అంటూ జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. 'డియర్ రామ్.. నీకు శుభాకాంక్షలు. నువ్వు నీ తొలి సినిమాతోనే అందరూ గర్వపడేలా చేస్తావనే నమ్మకం ఉందని కల్యాణ్ రామ్ తెలిపారు. ఇక వాగ్దానం, ప్రతిజ్ఞ, ప్యాషన్.. సీనియర్ ఎన్టీఆర్ ఆశీస్సులతో నందమూరి తారక రామారావు ఇండియన్ సినిమాలోకి పవర్‌ఫుల్ ఎంట్రీ ఇస్తున్నారని వైవీఎస్ చౌదరి తెలిపారు.




# మాస్ జాతర అంటున్న రవితేజ.. సమ్మర్ లో రిలీజ్ కి సిద్దం..

కబురు సినిమా అక్టోబర్ 30..

టాలీవుడ్ ప్రముఖ స్టార్ హీరో మాస్ మహారజా రవితేజ నూతన డైరెక్టర్ భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాలో రవితేజకి జోడీగా యంగ్ బ్యూటీఫుల్ హీరోయిన్ శ్రీలీల నటిస్తోంది. తెలుగు ప్రముఖ సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీ సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిర్మిస్తుండగా ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. అయితే దీపావళి పండుగ సదర్భంగా చిత్ర యూనిట్ ఈ సినిమా టైటిల్ ని చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో భాగంగా "మాస్ జాతర : మనదే ఇదంతా" అనే టైటిల్ ని ఖరారు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. అంతేగాకుండా మాస్ జాతర పోస్టర్ ని కూడా రిలీజ్ చేశారు.ఈ పోస్టర్ లో రవితేజ గంట కొడుతూ మంటల్లో తగలబడుతున్న జాయింట్ వీల్ ముందు నుంచి నడుస్తూ కనిపించాడు. అలాగే చిత్ర యూనిట్ ఆడియన్స్ కి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మాస్ జాతర సినిమా వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా మే 9వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com